జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

శుక్రవారం | 18 | ఏప్రిల్ | 2025 ◆ పేజీలు : 4


## కార్పొరేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- ఉన్నతమైన విద్యను అందించడమే లక్ష్యం
- ఇందిరమ్మ బడిబాట కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె



**ములకలపల్లి, ఏప్రిల్ 17, ప్రజాజ్యోతి:** అమ్మ ఆదర్శ పాఠశాల నిధులతో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల లను తీర్చిదిద్ది విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన విస్తృతం పర్యటించి పలు పాఠశాల లో అమ్మ ఆదర్శ పాఠశాల నిధులతో కల్పించిన మౌలిక వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ బడిబాట కార్యక్రమం

మిగతా 2 లో...



## నూరేళ్ల జీవితం కారాదు...

2 లో..

# విషాదాంతం

◆ భద్రాచలం, ప్రజాజ్యోతి

- సమీపిస్తున్న ఇంటర్, టెన్త్ ఫలితాలు
- పిల్లల తల్లిదండ్రుల్లో గుబులు
- ర్యాంక్ల కంటే పిల్లల జీవితాలే ముఖ్యం

రాత్రనకా..పగలనకా కష్టపడి చదువుతారు. తోటి స్నేహితులతో కలిసి పోటీ పడి మరీ పరీక్షల్లో మంచి మార్కు లు తెచ్చుకోవాలని శ్రమిస్తారు. కానీ అనుకున్న మార్కుల కన్నా తక్కువ రావడమో, లేదా ఫెయిల్ కావడమో జరిగితే క్షణికావేశంలో నూరేళ్ల జీవితాన్ని మధ్య లోనే ముగించేయడం. ఇదీ ప్రస్తుత రోజుల్లో విద్యార్థుల ఆలోచనా తీరు. ఒక్కసారి ఫెయిల్ అయితే జీవితం మొత్తం ఫెయిల్ అయినట్లు భావించడం సరికాదని మానసిక వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నా కొందరు పిల్లలు తప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్నారు. అయితే పిల్లల తప్పు కొంత అయితే తల్లిదండ్రుల తప్పు కూడా లేకపోలేదని వాదన వినిపిస్తోంది.



## ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే భూభారతి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**గుండాల,ఏప్రిల్ 17, ప్రజాజ్యోతి :** ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా భూభారతిని ప్రారంభించిందనీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. భూ భారతి హోటల్ అమలులో భాగంగా భూ భారతి చట్టం 2025 అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం గుండాల మండల కేంద్రంలోని రైతు వేదిక లో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూముల విషయంలో ఎలాంటి సమస్యలు ఏర్పడిన సంవత్సర కాలంలో పరిష్కరించుకోవడానికి భూభారతి ద్వారా ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. భూ సమస్యలను పరిష్కరించుకోవడానికి గతంలో కోర్టులను ఆశ్రయించే వారని నేడు కోర్టులను ఆశ్రయించకుండానే షెడ్యూల్. ఏ. ను ఏర్పాటు చేసి భూమి విలువ ఐదు లక్షలు ఉంటే ఆర్డీఓ స్థాయి అధికారి, ఐదు లక్షల పైగా ఉంటే కలెక్టర్ స్థాయి అధికారులతో సమస్యలను పరిష్కరించడానికి అవకాశం కల్పించారని తెలిపారు. భూమి విషయంలో దరఖాస్తు చేసుకున్న వ్యక్తి ఆరోజు నుండి సంవత్సరకాలంలోపు సమస్య పరిష్కరించుకోవడం జరుగుతుందన్నారు. కలెక్టర్ స్థాయిలో

మిగతా 2 లో...

## ఐ.పి.ఎల్. క్రికెట్

# బెట్టింగ్ లా..?

- బెట్టింగ్లో యువత బంగారు జీవితం నాశనం..!
- అప్పుల్లో కురుకపోతున్న యువత

**టేకులపల్లి, ఏప్రిల్ 17, ప్రజాజ్యోతి:** ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ మొదలైందంటే క్రీడాభి మానులకు పండగే. అంత కంటేమించి బెట్టింగ్ రాయుళ్లకు క్షణం ఖాళీ ఉండదు. గత నెల 31వ తేదీ నుంచి మొదలైన ఈ మ్యాచ్ లకు యువత టీవీలకు అతుక్కుపోతోంది. ఒకప్పుడు పెద్ద పెద్ద నగరాలకే పరిమితమైన బెట్టింగ్ ఇప్పుడు పల్లెటూరులకూ పాకింది. ఏటా మ్యాచ్ లు జరుగుతుండటం తో యువత పందేలకు అలవాటుపడ్డారు. ఈ పందేలు ఎక్కు వగా జరుగుతున్నాయి. ఇక పందేల్లో వేలు, లక్షలు దాటిపోయి కోట్లలో టర్నోవర్ జరుగుతోంది. వీటిల్లో చిక్కుకుని యువత జేబులు గుల్ల చేసు కుంటున్నారు. కొందరు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలూ ఉన్నాయి. దీనిపై పోలీసులు నిఘా పెడుతున్నా.. చాటు మాటుగా వీటిని నిర్వహిస్తున్నారు. గతంలో క్రికెట్ పందేలకు బుకీలు

మిగతా 2 లో...





## సీతారామ ప్రాజెక్టు అవినీతిపై సమగ్ర విచారణ జరపాలి

- నిర్మాణ సంస్థను బ్లాక్ లిస్ట్ లో పెట్టాలి
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పోనిశెట్టి వెంకటేశ్వర్లు



**ములకలపల్లి, ఏప్రిల్ 17, ప్రజా జ్యోతి:** సీతారామ ప్రాజెక్టు పూర్తి స్థాయిలో పూర్తి కాకుండానే పిల్లర్లు కులుతున్నాయని, నిర్మాణంలో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలని బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికార ప్రతినిధి పోనిశెట్టి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పూసుగూడెం లో సీతారామ కాలవ పై నిర్మించిన సూపర్ ప్యాసేజ్ పిల్లర్ కూలిన ప్రదేశాన్ని బీజేపీ నాయకుల బృందం తో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు పూర్తి స్థాయిలో పూర్తి కాకుండా నే పిల్లర్లు కులుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం రూ 6700 కోట్ల వ్యయంతో ప్రారంభించి రూ 13500 కోట్లకు పెంచిందని అన్నారు. ఈ ప్రభుత్వం ఏకంగా రూ 19800 కోట్లకు ప్రతిపాదనలు సిద్ధం చేసిందన్నారు. జిల్లాలో 100కిలోమీటర్ల మేర 9 వేల క్యూసెక్కుల సామర్థ్యం తో నిర్మించిన రెండు ప్రధాన కాల్వలు గత వర్షాకాలంలో కురిసిన 400 క్యూసెక్కుల వరదకే పాల్వంచ , చంద్రుగొండ మండలాలో గండ్లు పడ్డాయన్నారు. ట్రయల్ రన్ కె మాధారం వద్ద నిర్మించిన సూపర్ ప్యాసేజ్ పిల్లర్ నెల కూలిందని అన్నారు. ప్రజా అవసరాల కోసం వేల కోట్ల ప్రజా ధనం తో నిర్మించిన సీతారామ ప్రాజెక్టు పేక మెడల్లా కులుతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తుందని ఆరోపించారు. గత ప్రభుత్వం భారీ స్థాయిలో కమిషన్లు తీసుకోని నాణ్యతా ప్రమాణాలు గాలికి వదిలేసిందని ఆరోపించారు. తక్షణమే నిర్మాణ సంస్థ చేసిన పనులపై పూర్తి స్థాయిలో విచారణ చేసి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిన నిర్మాణ సంస్థను బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని డిమాండ్ చేశారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా సీతారామ ప్రాజెక్టు నిర్మించిన నిర్మాణ సంస్థపై బిజెపి అధిష్టానానికి పిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు గుగులోతు శంకర్, పువ్వాల వినయ, గంధం ప్రసాద్ గౌడ్, మాధారపు లక్ష్మణ్, మాలోతు ప్రశాంత్, భట్టు నరేష్, సాయి, అజ్మీరా రాము, కృష్ణ, సూర్యం, జాటోతు రవి, భుక్యా సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే భూభారతి

(మొదటి పేజీ తరువాయి... )

సమస్య పరిష్కారం కానీ వాటిని సీసీ ఎల్ఏ కు ఫిర్యాదు చేసుకోవచ్చని అన్నారు. భూ మీ విషయంలో ఎలాంటి లోపాలున్న తమ దృష్టికి తీసుకురావచ్చు అని కోరారు. భూమికి సంబంధించిన ఏదైనా తప్పు జరిగితే సంబంధిత తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లచ్చని, అక్కడ పరిష్కారం కానీ ఎడల ఆర్డీవో స్థాయి అధికారికి అపీల్ చేసుకోవచ్చని, అక్కడ న్యాయం జరగని ఎడల కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లే అవకాశం భూభారతి ద్వారా అవకాశం కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధు, ఏ డి ఏ తాతారావు, తాసిల్దార్ ఇమ్మానియేల్, ఎంపీడీవో సత్యనారాయణ, ఎంపీ ఓ ఎంపీ రెడ్డి, ఎస్సై రాజమౌళి, వ్యవసాయ శాఖ ఏవో వెంకటరమణ, ఏఈఓ లు తదితరులు పాల్గొన్నారు .

# నూరేళ్ల జీవితం కారాదు విషాదాంతం

**ఫలితాల్లో తోటి విద్యార్థులు, బంధువుల పిల్లలతో పోల్చడం ప్రెస్టీజ్ గా ఫీలవడం ఒకింత విద్యార్థుల మనోధైర్యాన్ని కోల్పోయేలా చేస్తోందని వైద్యుల అభిప్రాయం. ఫెయిల్ అయినా పాస్ అయినా పాజిటివ్ ఆలోచనతో వెళ్తే విద్యార్థులు కఠిన నిర్ణయాలు తీసుకోకుండా ఉండొచ్చు. చదువులో ఫెయిల్ అయి జీవితంతో ఎంతో ఎత్తుకు ఎదిగిన ప్రముఖులను ఉదాహరణగా తీసుకుని తల్లిదండ్రులు జాగ్రత్త వహించడం ఉత్తమం అంటున్నారు**

**భద్రాచలం , ఏప్రిల్ 17, ప్రజాజ్యోతి :** మరి కొద్ది రోజుల్లో పదో తరగతి, ఇంటర్ ఫలితాలు వెలువడనున్నాయి. ఈ క్రమంలో అటు విద్యార్థులు, ఇటు వారి తల్లిదండ్రులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. జిల్లా మొత్తంలో పదో తరగతి విద్యార్థులు 9,332 మంది విద్యార్థులు హాజరుకాగా ఇంటర్లో 3,942 మంది విద్యార్థులు పరీక్షలు రాసారు. ప్రస్తుతం విద్యార్థులంతా ఫలితాల కోసం వేచి చూస్తున్నారు. మరోవైపు అటు పిల్లల కంటే వారి తల్లిదండ్రులే ఎక్కువగా ఆందోళనకు గురవుతున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు మార్కులను ప్రేమించకుండా వారి పిల్లల భవిష్యత్తు ఆలోచించి సబ్జెక్టులో తప్పిన, మార్కులు తక్కువగా వచ్చిన వాళ్ల ఆత్మ విశ్వాసాన్ని దెబ్బతీయకుండా మళ్లీ పరీక్షలు రాసుకోవచ్చంటూ పిల్లల భుజంతట్టి మనోధైర్యా న్ని నింపాలి. అంతేగాని వందశాతం మార్కులు రాలేదని, ర్యాంకు సాధించలేదని పిల్లలను తిట్టడం లేక వారిపైన అసహనం వ్యక్తం చేయడం నిండు ప్రాణాలకే ముప్పు ఎందుకంటే సున్నిత మనసు కలవారు వారు ఇంట్లో తల్లిదండ్రులు తిట్టారని ఆత్మహత్యలకు పాల్పడుతూ ఉంటారు. దీనిని దృష్టిలో ఉంచుకొని పిల్లలపై ప్రేమ చూపిస్తూ వారి ఇష్టాలను గ్రహించి ప్రోత్సహించడమే ఎంతో మేలు.

- **జీవితంలో చదువు ఒక భాగం..**

ప్రతీ ఒక్కరి జీవితంలో చదువు ముఖ్యమే. కానీ చదువే జీవితం కాదు అనే విషయాన్ని గ్రహించాలి. చదువు ముఖ్యమే. కానీ జీవితంలో ఎంతో మంది చదువురాని వారు కూడా గొప్ప మేధావులు ఉన్నారు. సబ్జెక్టులో ఫెయిల్ అయినవారు కూడా ఒత్తిడికి గురి కాకుండా మళ్లీ మళ్లీ ప్రయత్నించి ఉద్యోగాలు సంపాదించి జీవితంలో స్థిర పడ్డ వారున్నారు. ఒక డాక్టర్ ఇంజనీర్లే సుఖంగా ఉంటారనుకోవడం మూర్ఖత్వం. పిల్లలు రాజకీయంలో రాణించవచ్చు, ఒక క్రీడాకారుడు కావచ్చు పిల్లలు ఏరంగాల వైపు మొగ్గు చూపుతున్నారో నిత్యం వారిని పరిశీలించాలి. వారికి ఇష్టమైన రంగాలలో ప్రోత్సహించాలి. అంతేగాని పరీక్షలో మార్కులు తక్కువగా వచ్చాయంటూ విద్యార్థులను ప్రశ్నిస్తే నూరేళ్ల జీవితం చిన్న వయసులోనే ముగించే అవకాశాలున్నాయి. తస్మాత్ జాగ్రత్త ఫలితాలు రాబోతు న్నాయి. పరీక్షల సమయంలో జాగ్రత్తలు చెప్పాలే కాని ఫలితాల సమయంలో కాదు.

### పోల్చడం మానాలి....

- అజిత్ రెడ్డి , ప్రముఖ వైద్యులు

దేనికైన పోలిక చేయడం మానుకోవాలి. చుట్టాలకు ర్యాంక్ వచ్చింది. స్నేహితులకు ర్యాంక్ వచ్చిందంటూ విద్యార్థులను నిరు త్సాహపరచడం ప్రమాదకరం. ఒక సారి ఫెయిల్ అయినంత మాత్రాన జీవితం ఆగిపోదు. మళ్లీ ప్రయత్నం చేయాలి. చదువులోకాకుండా వ్యాపారంలో రాణించిన వారు ఎంతో మంది ఉన్నారు. పిల్లలపై ఒత్తిడి తేకండి. మన పిల్లలను మనమే ఎప్పుడు తక్కువ చేయకూడదు.

# ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్ హవా

(మొదటి పేజీ తరువాయి... )

మధ్యలో ఉండి ఆడించేవారు. ప్రస్తుతం స్మార్ట్ ఫోన్ లో కొన్నియాప్ లు అందుబాటులోకి రావడంతో ఇవి ఆన్ లైన్ లోనే జరుగుతు న్నాయి. కోట్లలో కష్టాలు పాలై కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇటీవల కాలంలో పట్టణాలతో పాటు మండల కేంద్రాలు, మేజర్ గ్రామాల్లోనూ వీటిని నిర్వహిస్తు న్నట్టు వార్తలు వస్తున్నాయి. వారు నేరుగా ఇంటర్నేష నల్ సర్వర్ ల ద్వారా బంతి బంతికి ఒక్కో ధర నిర్ణయించి బెట్టింగ్ రాయుళ్లకు ఫోన్ లలో అందుబాటులో ఉండేవారు. ఒక టోర్న మెంట్ ప్రారంభమవుతుందంటే నెల ముందు నుంచే బుకీలు నిర్వహించేవారు. సమీప గ్రామాలు, పట్టణాల్లో పందెం రాయుళ్లను సంప్రదించి అడ్వాన్స్ సొమ్ములు తీసుకుని కట్టిన అడ్వాన్స్ లను బట్టి పందెం ఆడనిచ్చేవారు. పోలీసులు ఏదో రోజు పట్టుకోవడం వాటి గుట్టు రట్టు చేయడం వంటి వాటితో కొంత భయపడేవారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో బెట్టింగ్ యాప్ లు హవా నడు స్తోంది. వేరే వ్యక్తితో సంబంధం లేకుండానే నేరుగా బెట్టింగ్ కాసుకునే వెసులుబాటు ఉండటంతో యువతంతా ఇప్పుడు బెట్టింగ్ యాప్ లపై పడ్డారు.ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లపై యువత బెట్టింగ్ లకు పాల్పడుతూ.. ఆర్థికంగా నష్టపోయి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, వాటి జోలికి వెళ్లరాదని తెలిపారు. గతంలో బెట్టింగ్ లకు పాల్పడిన వారిపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు అంటున్నారు. కానీ ఎవరైనా బెట్టింగ్ లకు పాల్పడినా, ఇతరులను ప్రోత్సహించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన తీరుమారని యువత, యువత క్రికెట్ మ్యాచ్ లను వినోదం కోసం చూడాలే తప్పా విషాదంగా మార్చుకోవద్దు.

### మ్యాచ్ టాస్ వేసిన మొదలు బంతి బంతికి..

మరో కొత్త రకం బెట్టింగ్ అమల్లోకి వచ్చింది. మ్యాచ్ ప్రారంభమైన అప్పటి నుండి ప్రతి ఓవర్లు ప్రతి బంతికి ఒక నిబంధనను ఏర్పాటు చేసుకొని కొత్త రకం బెట్టింగ్ మొదలు అయితే పలానా బంతిలో పలానా ఓవర్లు సిక్స్ లేదా ఫోర్ కొడతాడు అనే కొత్త నిబంధనతో బెట్టింగ్ మరింత జోరు పెంచింది. ఈ బెట్టింగ్ కు యువత ఎక్కువ మోజు చూస్తున్నట్లు సమాచారం.

### ఐపీఎల్ బెట్టింగ్ యువత పై ప్రభావం, బానిసలుగా మారుతున్న యువత..

ఈ ఐపీఎల్ బెట్టింగ్ కు ఎక్కువగా యువత బానిసలుగా మారుతున్నారు. స్మార్ట్ ఫోన్ అందుబాటులో ఉండడంతో ఈ బెట్టింగ్ పాల్పడి వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. దీని ఉచ్చులో పడి ఆత్మహత్యలు చేసుకొని కుటుంబాలకు దూరమైన వారి జీవితాలు చిన్న భిన్నమైన ఘటనలు చాలానే ఉన్నాయి. ఈ సారి పోలీసులు ఈ బెట్టింగ్ల పై కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం.

### ఐపీఎల్ ప్రభావం ఎంత అంటే..?

ఈ ఐపీఎల్ కేవలం చదువుకున్న వాళ్ళు మాత్రమే దీనికి బానిస అవుతారని విన్నాం కానీ చదువురాని మొదలు కూలినాలి చేసుకునే వరకు ఈ ఐపీఎల్ ప్రభావం వైరస్ లా పాకి వారి జీవితాలకు పెద్ద సమస్యను తెచ్చిపెడుతుంది. ఆఖరికి ఇంట్లో ఉన్న వస్తువులు కూడా అమ్మిబెట్టింగ్లకు పాల్పడుతున్నారు. అనేది బహిరంగనే వినపడుతున్న మాట చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు ఐపీఎల్ బెట్టింగ్ కు బానిసలై అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటే ఆ కుటుంబాలు పడే బాధ అంతా ఇంతా కాదు.

### బెట్టింగ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు : టేకులపల్లి ఎస్ఐ ఏ. రాజేందర్

**యువత ఐపీఎల్ బెట్టింగ్ పాల్పడవద్దని క్రమశిక్షణతో మంచిగా చదివి ఉన్నత స్థాయిలకు ఎదగాలని టేకులపల్లి మండల ఎస్సై ఏ. రాజేందర్ అన్నారు. ఎవరైనా క్రికెట్ బెట్టింగ్లకు పాల్పడుతున్నట్లు తెలిస్తే తమకు సమాచారం అందించాలని తెలిపారు. అదేవిధంగా బెట్టింగ్లకు పాల్పడిన వారిని ఉపేక్షించేది లేదని వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని అదేవిధంగా పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని ఆయన అన్నారు.**

## కార్పొరేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

(మొదటి పేజీ తరువాయి... )



మైదాన ప్రాంత విద్యార్థుల భవిషత్తు ను దృష్టిలో ఉంచుకొని రూపొందించిన కార్యక్రమం అని అన్నారు. ఆదర్శ పాఠశాల నిధులను సమగ్రంగా వినియోగించి ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తరగతి గదులు, మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం, ఫర్నిచర్, డిజిటల్ లెర్నింగ్ వేదిక వంటి మౌళిక వసతులు కల్పించి ఉన్నత మైన విద్యను అందించటానికి దోహదపడుతుందని అన్నారు. ములకలపల్లి, మాధారం, జగన్నాధపురం, సీతాయిగూడెం, రాజాపురం, నరసాపురం, పాఠశాలలో పూర్తయిన పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల, పొంగులేటి, సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. జగన్నాధపురం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన చెకుముకి పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థుల కు ఆయన చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేసారు. ప్రాథమిక పాఠశాల లో మధ్యాహ్న భోజన మెనూ పరిశీలించి విద్యార్థులతో కలిసి రాగిజవా సేవించారు. ఈ కార్యక్రమంలో జడ్పి సిఇఓ నాగలక్ష్మి, స్థానిక తహశీల్దార్ గుడ్ల పుల్లారావు, ఎంపీడీవో రేవతి, ఎంఈఓ సత్యనారాయణ, ఐటిడిఏ ఏఈ సుబ్బరాజు, పంచాయతీరాజ్ ఏఈ సురేష్, ఎస్సై రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకరరావు, మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి, మాజీ ఎంపీటీసీలు సున్నం సునీత, తాటి తులసి, మాజీ సర్పంచ్ లు కారం సుధీర్ కుమార్, సున్నం సుధాకర్, కీసర శ్రీను, ములకలపల్లి మండల కాంగ్రెస్ నాయకులు అనుమాల సత్యనారాయణ, కొప్పుల రాంబాబు, సురభి రాజేష్, వెలకం వెంకటేష్, గాడి తిరుపతిరెడ్డి, శనగపాటి రవి, ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షుడు గుంటూరు సాయిరాం, దుగ్గి సంపత్ కుమార్, అశ్వారావుపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పాలకుర్తి సుమిత్, ఎస్సీ సెల్ మండల కమిటీ అధ్యక్షుడు పాలకుర్తి రవి, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు అచ్చైన వెంకటేశ్వరరావు, పామర్తి కృష్ణ, కౌలూరు ప్రసాదు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోయం నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా, సికిల్సెల్ ఎనిమియా వ్యాధి నివారణకు ఐటిసి పియస్ పిడి సహకారం



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 17, ప్రజా జ్యోతి :** పుట్టుకతో వచ్చు తలసేమియా, సికిల్సెల్ ఎనిమీయా వ్యాధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అధికంగా ఉన్నందున ఈ వ్యాధితో బాధపడుతున్న వారికి రక్తం 20 రోజులకు ఒకసారి క్రమం తప్పకుండా ఎక్కించాల్సిన అవసరం ఉన్నందున పేద ప్రజల సౌకర్యార్థం ఐటిసి పియస్ పిడి సంస్థ ప్రత్యేక కార్యక్రమం చేపట్టి, ఈ వ్యాధి నివారణ, నిర్ధారణ పరీక్షల కొరకు రూ.5లక్షల విలువ గల 1800 పరికరాలను భద్రాచలం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రానికి అందించారు. వ్యాధి నిర్ధారణ పరీక్షల కిట్స్ అందించిన ఐటిసి పిఎస్ పిడి మిల్ యూనిట్ హెడ్ శైలేంద్రసింగ్, జనరల్ మేనేజర్ పి. శ్యామ్ కిరణ్, ప్రోగ్రాం ఆఫీసర్ డి. చెంగల్రావుకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం ధన్యవాదాలు తెలుపుతూ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఇదే విధంగా తదుపరి మూడు సంవత్సరాలు కొనసాగించవలెనని డా. ఎస్.ఎల్. కాంతారావు రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కో-ఆర్డినేటర్ కోరగా వారు అందుకు తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. భద్రాచలంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రంలో ఉచితంగా తలసేమియా, సికిల్సెల్ ఎనిమీయా వ్యాధి నిర్ధారణ పరీక్షలను ఎలక్ట్రోపర్సిస్ పద్ధతిలో నిర్వహిస్తామని, ప్రైవేట్ లేబరేటరీలలో రూ.2000లు పరీక్షలకు ఖర్చు అవుతుందని, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని డా.ఎస్.ఎల్. కాంతారావు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ డా.ఎస్.ఎల్. కాంతారావు, వై.సూర్యనారాయణ, జి. రాజారెడ్డి, వి.కామేశ్వరరావు, గోళ్ళ భూపతిరావు, పల్లంటి దేశప్ప, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

- ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను




**ఇల్లందు, ఏప్రిల్ 17, ప్రజాజ్యోతి :** ప్రతి ఒక వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను కోరారు. గురువారం పట్టణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ హెల్మెట్ పైన ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని, హెల్మెట్ ధరించకపోతే ఏదైనా ప్రమాదం వల్ల ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందనీ పేర్కొన్నారు. అతివేగం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపవద్దని, వాహనదారుడు లైసెన్స్ తో పాటు వాహన పత్రాలు ఉండాలని సూచించారు. హెల్మెట్, వాహన పత్రాలు లేనివారికి జరిమానా విధించడం జరుగుతుందని స్పష్టం చేశారు. అదేవిదంగా మారకద్రవ్యాలు, గంజాయి, గుట్కాలకు బానిసలై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ఐలు సూర్యం, హాసీనా, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇల్లందును కాపాడుకోవాలి



**టేకులపల్లి, ఏప్రిల్ 17, ప్రజాజ్యోతి:** సింగరేణికి పుట్టినిల్లయిన ఇల్లందు కను మరుగు కాకుండా కాపాడుకోవాలని, అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం, ఐఎన్టి యుసి సిద్ధంగా ఉందని ఐఎన్టియుసి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ అన్నారు. గురువారం ఇల్లందు ఏరియా కోయగూడెం ఓసిలో ఐఎన్టియుసి ఫిట్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ 70 మిలియన్ టన్నుల బొగ్గును సాధించినందునకు కోయగూడెంలో పనిచేసిన అధికారు లు, సూపర్వైజర్లు, మహిళా ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికుల సహకారం ఉందని పేర్కొన్నారు. గత పదేళ్లుగా బిఆర్ఎస్ పార్టీ సింగరేణి సంస్థను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ కార్మికుల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. గనులను మోదితో కలిసి కెసిఆర్ పార్లమెంటులో ప్రైవేటీకరణకు మద్దతు ఇచ్చారని గుర్తు చేశారు. గనుల ప్రైవేటీకరణ అనంతరం వేలంపాటలో పాల్గొన్నకుండా సింగరేణి బొగ్గు బ్లాక్ లను కెసిఆర్ బినామీలకు వచ్చేలా చేశారని ఆరోపించారు. సంస్థ నుండి కార్మికులకు రావాల్సిన ప్రతి ఒక్క హక్కును ఐఎన్టియుసి యూనియన్ కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో సాధించి పెడతామని స్పష్టం చేశారు. సభ ముఖంగా కార్మికులకు హామీ ఇస్తున్నాము. ఈ సమావేశంలో ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ జె.వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రెటరీ గోచికొండ సత్యనారాయణ, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ భూక్య నాగేశ్వరరావు, కెఓసి పిట్ సెక్రటరి రాకం అశోక్ కుమార్, నాయకులు రాంబాబు, జి. సమ్మయ్య, ఎస్. అశోక్, ఈ. శారద, ఎం. రామస్వామి, రవి, రామారావు, సత్యనారాయణ, రామకృష్ణ, షిఫ్ట్ ఇన్చార్జిలు, క్లబ్ సెక్రెటరీ, సేఫ్టీ కమిటీ సభ్యులు, మైన్స్ కమిటీ సభ్యులు, ఐఎన్టియుసి యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహ కార్యక్రమంలో పాల్గొన్న - కొత్వాల



**పాల్వంచ(రూరల్), ఏప్రిల్ 17, ప్రజా జ్యోతి :** పాల్వంచ మండలం, పాండురంగాపురం గ్రామస్తులు మార్గం సత్యనారాయణ కుమార్తె వివాహం సందర్భంగా గురువారం నాడు ప్రధానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని ఆశీర్వదించారు. సొసైటీ మాజీ డైరెక్టర్ అడేపు చిన్న వెంకటరామయ్య, మార్గం మల్లయ్య, పవన్ కుమార్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో మృతి చెందితే రూ 4 లక్షల పరిహారం

- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా



**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి :** వడ దెబ్బతో మృతి చెందిన వారి కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ 4 లక్షల నష్ట పరిహారం చెల్లించే విధంగా ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ఆపద్బాంధు పేరుతో రూ.50 వేలు చెల్లించేవారని, నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని పట్టణ, స్థానిక సంస్థల ప్రజలు ముఖ్యంగా భవన నిర్మాణ కార్మికులు, రోజువారి కూలీలు వడదెబ్బతో మృతి చెందుతున్న బాధితుల పట్ల సహృదయంతో స్పందించి ఆ కుటుంబాలను ఆదుకోవాలనే దృఢ సంకల్పంతో పరిహారాన్ని పెంచటం శుభపరిణామమని అన్నారు. అధికారులు ఈ విషయమై మున్సిపాలిటీ, ఎంపిడిఓ, తహశీల్దారు కార్యాలయంలో ఈ పథకం పట్ల అవగాహన కల్పించేలా తగు చర్యలు తీసుకోవాలని యాకూబ్ పాషా కోరారు.

## 13 వార్డులో పోషణ పక్షోత్సవాలు



**ఇల్లందు, ఏప్రిల్ 17, ప్రజాజ్యోతి:** పట్టణంలోని 13వ వార్డులో ఐసిడిఎస్ ఆధ్వ ర్యంలో గురువారం పోషణ పక్షోత్సవాలలో భాగంగా గర్భిణీలకు శ్రీమంతాలు, చిన్న పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ అరుణకుమారి, సూపర్వైజర్ రోహిణి, అంగన్వాడీ టీచర్స్, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, పలువురు గర్భిణీలు, బాలింతలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి వైభవముగా సువర్ణ పుష్పార్చన



**పాల్వంచ(రూరల్), ఏప్రిల్ 17, ప్రజా జ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం-జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో గురువారం నాడు పురస్కరించుకొని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్.రజనీకుమారి ఆదేశాల మేరకు అమ్మవారికి 108 సువర్ణ పుష్పములతో వైభవముగా సువర్ణ పుష్పార్చన నిర్వహించబడింది. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం,నివేదన తదితర ప్రత్యేక పూజలు, అర్చకులచే నిర్వహించబడినవి. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## చక్కని దస్తూరికి విద్యార్థులు పుస్తకాలను వినియోగించుకోవాలి

- మండల విద్యాశాఖ అధికారి టీ . రమ



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 17, ప్రజాజ్యోతి :** విద్యార్థులు చక్కని దస్తూరి మెరుగుపర్చుకోవటానికి పుస్తకాలని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి టి రమా అన్నారు. భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సారథ్యంలో ఐటీసీ సారపాక సహకారంతో 3,4,5 తరగతుల విద్యార్థులకు ప్రతి ఒక్కరికి రెండు చొప్పున నోటు పుస్తకాలను మండల విద్యాశాఖ అధికారి టీ రమ, ఐ టీ సి చీఫ్ మేనేజర్ డి.చంగల్ రావు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ విద్యార్థులపై అత్యంత శ్రద్ధతో ఐటిసి వారి సహకారంతో పాఠశాలలకు పంపిణీ చేస్తున్న ఈ నోటు పుస్తకాలను విద్యార్థులు వేసవి సెలవులలో చేతి రాతను మెరుగుపరుచు కునేందుకు ఉపయోగించుకోవాలని సూచించారు. తెలుగు, ఆంగ్లము చేతిరాతను విద్యార్థులు అభివృద్ధి పరుచుకోవాలని విద్యార్థులు ఆ నోటు పుస్తకాలను సద్వినియోగపరచుకోవడానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు వేసవి సెలవుల్లో నోటు పుస్తకాలను పూర్తిచేసే విధంగా పర్యవేక్షణ నిర్వహించాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఈ మంచి కార్యక్రమాన్ని తలపెట్టామని విద్యార్థులలో రాతపూర్వక నైపుణ్యాలు పెంచడం కోసం ఈ నోట్ బుక్స్ వినియోగించుకోవాలని ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల వనరుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఐకేఎస్ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నికైన ముత్యాల విశ్వనాథం



**పాల్వంచ, ఏప్రిల్ 17, ప్రజా జ్యోతి :** తమిళనాడు రాష్ట్రం నాగపట్నంలో జరుగుతున్న ఏఐకేఎస్ 30 వ జాతీయ మహాసభలలో జాతీయ సమితి సభ్యులుగా కొత్తగూడెం జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 115 మందితో నూతన జాతీయ సమితిని ఈ జాతీయ మహాసభల్లో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి సిపిఐ పాల్వంచ మండల పట్టణ సమితి హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

# ఘనంగా పోషణ పక్వాడ్ కార్యక్రమం





- గర్భిణీలకు శ్రీమంతం
- పిల్లలకు అక్షరాభ్యాసం
- ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కోరం

**టేకులపల్లి, ఏప్రిల్ 17, ప్రజాజ్యోతి:** మండలంలోని ప్రెగల్లపాడు గ్రామపంచాయతీ రైతువేదిక లో నిర్వహించిన అంగన్వాడి పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సిడిపిఓ కేఎం తార ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్ని మాట్లాడుతూ అంగన్వాడి పరిధిలో గల మహిళలకు చిరుధాన్యాల వల్ల అందే పోషక విలువలను తెలియజేయ డం జరిగింది. ప్రతి ఒక్క మహిళలు రాగులు, సజ్జలు, కొర్రలు, మొదలగు తృణ ధాన్యాలలో ఐరన్ పిండిపదార్థాలు అధికంగా లభిస్తాయని వారు తెలిపారు. చిరుధాన్యాలను తప్పనిసరి గా మహిళలందరూ స్వీకరించి ఆరోగ్యంగా ఉండాలని వారు కోరారు. గర్భిణీ స్త్రీలకు సీమంత కార్యక్రమం నిర్వహించి, వారిని ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆశీర్వదించారు.మూడు సంవత్సరాల పిల్లలకు ఎమ్మెల్యే చేతుల మీద అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోరం సురేందర్, ఎస్సై ఏ. రాజేందర్, ఎంపీడీవో రవీంద్రరావు, ఎంపీవో గణేష్ గాంధీ, సిడిపిఓ మంగతా యారు, సూపర్వైజర్స్, అంగన్వాడీ టీచర్స్, మండల నాయకులు లక్కినేని శ్యామ్, మంగీలాల్, జింకల రాజు, కోరం హనుమంతు, సుదీప్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచలో "యు నెక్స్ట్ " అనే కార్యక్రమం ద్వారా శిక్షణ పూర్తి



**పాల్వంచ (టౌన్),ఏప్రిల్ 17, ప్రజాజ్యోతి :** ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల పాల్వంచలో ఇన్ఫోసిస్ – ఉన్నతి అనే సంస్థ "యు నెక్స్ట్ " అనే కార్యక్రమం ద్వారా డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు ఉద్యోగానికి అవసరమయ్యే అన్ని రకాల నైపుణ్యాలను రోజుకు మూడు గంటలు చొప్పున 30 రోజులు శిక్షణా కార్యక్రమం జరిగింది. దీని ద్వారా 21 విద్యార్థులు ఈ శిక్షణను పూర్తి చేసుకున్నారు. ఈ శిక్షణ ద్వారా చాలా నైపుణ్య అభివృద్ధి జరిగిందని, మాలో ఆత్మవిశ్వాసం పెంపొందిందని శిక్షణ పొందిన విద్యార్థులు తెలియజేశారు. ట్రైనర్ అభిషేక్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొట్టమొదటిసారిగా ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచలో పూర్తి చేశామని, ఈ శిక్షణలో విద్యార్థులు ఎంతో ఆసక్తితో నేర్చుకున్నారని తెలియజేశారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పద్మ మాట్లాడుతూ ఇలాంటి ఎన్నో కార్యక్రమాలను విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలియజేశారు. కెరియర్ గైడెన్స్ ప్లేస్ మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ టి. అరుణ కుమారి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జాబ్ మేళాలు నిర్వహిస్తూ, పోటీ పరీక్షలపై అవగాహన కల్పిస్తూ, ఉద్యోగ నైపుణ్యాల అభివృద్ధి కోసం శిక్షణ కార్యక్రమాలు రూపొందిస్తున్నామని కాబట్టి ఈ కళాశాలలో చేరి ఈ అవకాశాలను అందిపుచ్చుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెరియర్ గైడెన్స్ సభ్యులు కోటగిరి రాంబాబు, డాక్టర్ జె మాధవి, రమేష్, డాక్టర్ వి కామేశ్వరరావు, డాక్టర్ స్వరూప రాణి, డాక్టర్ కొండలరావు, పి శ్రీనివాసరావు, పారెల్లి శ్రీనివాస్, మాధవి, శ్రీదేవి, బాబ్జి, శ్రీనివాస్, ధర్మారావు, డాక్టర్ కాళేశ్వరరావు, విజయ ప్రసాద్, విమల, దీపిక, కావ్య, పర్వీన్, కరిమ, రాజ్ కుమార్ తదితర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి పెంపొందించడమే లక్ష్యం



**ఇల్లెందు, ఏప్రిల్ 17, ప్రజాజ్యోతి :** సింగరేణి కోల్ బెల్ట్ ఏరియాలోని 9 పాఠశాలలు, మూడు కళాశాలలో 7500 మంది విద్యార్థులకు విద్యతోపాటు నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడం లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్టు సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ జియం శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఇల్లెందు సింగరేణి పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి విద్యా సంస్థల్లో విద్యతో పాటు ఎక్స్ట్రా కర్క్యులర్, కో కర్క్యులర్ ప్రోగ్రామ్స్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలో కొత్త కోర్సులను తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు ప్రత్యేకమైన శిక్షణ తరగతులను నిర్వహించి పోటీ పరీక్షల్లో సైతం రాణించే విధంగా ప్రత్యేక ఫ్యాకల్టీతో శిక్షణను అందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో విద్యార్థులు క్రమశిక్షణతో ఉండే విధంగా ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని క్రమశిక్షణతో చదివినప్పుడే దేశానికి గొప్ప పౌరుడు అవుతాడన్నారు. వృత్తి విద్యా కోర్సుల ద్వారా విద్యార్థులు త్వరితగతిన ఉద్యోగ అవకాశం, స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకునే విధంగా శిక్షణను అందించినట్లు పేర్కొన్నారు. పాఠశాల, కళాశాలలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా విద్యార్థులకు విద్యాబోధనను అందిస్తున్నామని స్పష్టం చేశారు. జాతీయ స్థాయిలో నిర్వహించే వివిధ పోటీ పరీక్షల్లో సైతం విద్యార్థులు రాణించే విధంగా ప్రత్యేక ఫ్యాకల్టీతో శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో సింగరేణి కాలరీస్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, సింగరేణి కాలనీ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ టి. సంధ్యారాణి, కంప్యూటర్ సైన్స్ హెచ్ఓడి దేవకీ, అధ్యాపకులు కె. శ్రీలత, డా. కె. రాజ్యలక్ష్మి, పి. జరసిని, యం. భాగ్యమ్మ, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాలలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించాలి

- సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్



**కొత్తగూడెం, ఏప్రిల్ 17, ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని ప్రభుత్వ మెడికల్ కళాశాల నందు 49 నోటిఫికేషన్ ద్వారా జరిగిన ఔట్ సోర్సింగ్ నియామకాల్లో జరిగిన అవకతవకలపై తగిన విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సేవాలాల్ బంజారా సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎంప్లాయ్మెంట్ కార్యాలయంలో మెమోరడం అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో లావుడియా ప్రసాద్ నాయక్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని మెడికల్ కళాశాల నందు అవుట్ సోర్సింగ్ ఉద్యోగ నియామకాల కొరకు 49 నోటిఫికేషన్ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగిందని, ఇందులో అనేక అక్రమాలు జరిగాయాని అన్నారు. గతంలో కూడా జరిగిన నియామకాల్లో అనేక ఫిర్యాదులు రాగా, అట్టి నియామకాలు తాత్కాలికంగా ఆపివేసి, మరల వారిని విధులలోనికి తీసుకోవడం జరిగింది. కావున దయవుంచి, విచారణ జరిపి, 49 నోటిఫిపకేషన్ ను రద్దు పరచి, తిరిగి నోటిఫికేషన్ జారీ చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ ప్రొసీడింగ్స్ లేకుండా అభ్యర్థుల ఎంపిక ఎలా చేశారని , పేపర్ లో నోటిఫికేషన్ ఇవ్వకుండా అభ్యర్థుల ఎంపిక ఎలా చేశారని ఉన్నత విద్య గల అభ్యర్థులకు విద్యార్హతలు పరిశీలించి, ఉద్యోగాలు ఇవ్వలేదని, కావున సదరు నోటిఫికేషన్ ను రద్దు పరిచి తిరిగగి నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు. ఏజెన్సీ ఏరియా 1/70 యాక్ట్ ప్రకారం షెడ్యూల్ ఏరియాలో అలా ఏవిధంగా ప్రమోట్ చేశారు కావున పైన తెలిపిన ప్రకారం, ప్రభుత్వ మెడికల్ కళాశాల నందు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అధిక శాతం నివసిస్తున్న ఏజెన్సీ గిరిజనులకు నోటిఫికేషన్ ఇచ్చి, ఈ నియామకాల్లో అవకాశం కల్పించాలని,ఎన్నోసార్లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోకపోవడం జరుగుతుంది కాబట్టి ఇప్పటికైనా 49 నోటిఫికేషన్ రద్దు చేయాలని సేవాలాల్ బంజారా సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. లేని పక్షంలో సేవాలాల్ బంజారా సంఘం కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజారా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బానోతు శ్రీనివాస్ నాయక్, జిల్లా కార్యదర్శి ధరావత్ నాగరాజు నాయక్ , కార్యదర్శి బోడ మంగ్య నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి హరీష్ నాయక్, బాలాజీ నాయక్, గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నిజమైన అర్హుడికి ఇందిరమ్మ ఇల్లు లబ్ది జరిగేనా?

- గందరగోళం సృష్టిస్తున్న పంచాయతీ అధికారి.?
- పంచాయతీ సెక్రెటరీ ఎవరు.?



**టేకులపల్లి,ఏప్రిల్ 17, ప్రజాజ్యోతి :** మండలంలోని కోయగూడెం గ్రామం లో పైలెట్ ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే సొంత ఊరిలో నిజమైన అర్హుడికి ఇందిరమ్మ ఇల్లు లబ్ధి చేకూరలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొమ్మెర్ల వరప్రసాద్ ప్రశ్నిస్తున్నారు. కోయగూడెం గ్రామంలో నిర్వహించిన బహిరంగసభలో నిజమైన లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేయాలని 390 దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఇంకా ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని ఆ సభలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న 390 మందికి ఇందిరమ్మ ఇల్లు వస్తాయని తెలుపగా లబ్ధిదారులు సంతోషపడ్డారు. కానీ భూమి పూజ శంకుస్థాపన రోజు 303 ఇల్లు మంజూరయ్యాయని వాటికి రూ.3.15 కోట్లను ప్రకటించారు. కానీ లబ్ధిదారులు అందరికీ వచ్చాయంటునే పంచాయతీ సెక్రెటరీ ఓకే అంటూనే తన దగ్గర లిస్టు లేదని, హౌసింగ్ ఏఈ వద్ద ఉంటుందని, వారిని సంప్రదించండి అని తెలుపుతున్నారు. హౌసింగ్ ఏఈని సంప్రదించగా పంచాయతీ సెక్రెటరీ దగ్గర ఉంటుందని, ఒకరిపై ఒకరు చెబుతున్నారు. ఒక లబ్ధిదారుడు మండల అధికారి ఎంపీడీవోను సంప్రదించగా గోపాలకృష్ణ సెక్రెటరీని సంప్రదించాలని సూచించారు. కోయగూడెం గ్రామపంచాయతీ సెక్రెటరీ ఎవరు అనే ఒక ప్రశ్నార్థకంగా ఉందని వారు తెలుపుతున్నారు. కొయగూడెం పంచాయతీ సెక్రెటరీ 15 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారని అతను బదిలీపై తడికలపూడి పంచాయతీకి వెళ్లిన ఈ మధ్య కోయగూడెంలోని ఎక్కువగా దర్శనమిస్తున్నట్లు ప్రజలు తెలుపుతున్నారు. రాజకీయం అండతో ఇక్కడే విధులు నిర్వహిస్తున్న సెక్రటరీ ఇక్కడే పదవి విరమణ చేసే వరకు విధులు నిర్వహిస్తుంటాడా.? స్థానిక నాయకులు వత్తాసు పలుకుతూ ఒక ప్రభుత్వ ఉద్యోగని మర్చిపోయారా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. కాని నిజమైన లబ్ధిదారులు పేర్లు రాక కొందరు నాయకులు, ఆర్థికంగా ఉన్నవారికి వచ్చిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇటీవల కాలంలో జరిగిన ఎలక్షన్ లో సహకరించని వారికి ఇళ్లు రావని చెప్పడం తో వారు బాదతో వాపోతున్నారు. నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని అధికారులను, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు. త్వరలో కలెక్టర్ ను కలిసి నిజమైన లబ్ధిదారులకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించే విధంగా చర్యలు తీసుకుంటామని బిఆర్ఎస్ పార్టీ పోరాడుతామని పేర్కొంటున్నారు. నిజమైన లబ్ధిదారులకు గతంలో వర్షాకాలంలో వానలకు ఇల్లు కూలిపోయాయని, ఇదే పంచాయతీ సెక్రటరీ ఫోటోలు తీసి ఉన్నతాధికారులు పంపంచారని, ఇప్పుడు ఇల్లురాక వారి పిల్లలు వారి తల్లిదండ్రులు నిజమైన లబ్ధిదారులమైన మనకు ఎందుకు ఇందిరమ్మ ఉండ్లు రావడం లేదని ఆవేదనతో అడుగుతున్నా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారు. నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని బిఆర్ఎస్ పార్టీ కోరుతూ పోరాటానికి సిద్ధమని టేకులపల్లిలోని అన్ని గ్రామపంచాయతీల్లో నిజమైన బ్దిదారులకు ఇళ్లు ఇవ్వాలని లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజా పోరాటాలు సిద్దం అని హెచ్చరించారు.